జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 12 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4



# పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

## అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి :**

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికల సిబ్బందికి సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని అనుసరించి, జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు,

మిగతా 2 లో...



# వాహనాల టెండర్లలో... గోల్ మాల్!

- అంతా బినామీలదే హవా?
- నిర్వాసితులు, ప్రభావిత ప్రాంత ప్రజలు, నిరుద్యోగుల పేర్లతో టెండర్లు!
- ఊరికో వ్యక్తితో నిర్వాసితులను తీసుకొస్తున్న వైనం?
- అన్ని వారై చూసుకుంటున్న బినామీలు!
- లక్కీ డ్రా వచ్చిన వ్యక్తికి గుడ్ విల్?
- 3వాహనాలకు టెండర్లు ఆహ్వానించిన సంస్థ
- నీరుగారిపోతున్న సంస్థ లక్ష్యం!
- బినామీల చెలామణికి చెక్ పడేనా!
- అధికారులు జర దృష్టి సారించరూ!

**ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం తమ వ్యవసాయ భూములు, స్థలాలు, ఇండ్లు, కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టిన వారికి ఏదో ఒక రూపంలో న్యాయం చేయాలని సంస్థ లక్ష్యం నీరుగారే ప్రమాదం లేకపోలేదు. గత నెల 23న ఇల్లందు ఏరియాలోని వర్క్ షాపుకు 3టి ప్లాట్ఫారం ట్రక్, క్వాలిటీ విభాగానికి 2 డబ్ల్యూడి నాన్ ఏసీ క్యాంపర్, ఈ అండ్ యంకు 70 హెచ్పి లేదా ఎక్కువ సామర్థ్యం కలిగిన డిజిల్ వర్షన్ ఏసీ కార్ల కోసం యాజమాన్యం టెండర్లను ఆహ్వానించింది. ఇందులో ఓసి ప్రభావిత నివాసులు, భూ నిర్వాసితులు, మాజీ కార్మికుల నిరుద్యోగ పిల్లలు, ప్రభావిత ప్రాంతా నిరుద్యోగులకు అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని

మిగతా 2 లో...

2 లో..






# మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు..

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన

**కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్రంలోని 5 జిల్లాల లో ( భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, అదిలాబాద్ , ఆసిఫాబాద్ ) జిల్లాకు వెయ్యి మంది చొప్పున 5000 మంది మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్ణయించడం జరిగిందని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రెండవ రోజు ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వెదురు సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని చుంద్రుగొండ, ములకలపల్లి గుండాల మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగిందని ఈ మండలాల్లోని 1000 మంది మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించి వారికి వెదురు సాగు పై అవగాహన కల్పించడం

మిగతా 2 లో...

# ఈ సంఘానికి ఎన్నికల కోడ్ వర్తించదా ..?

జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు
టేకులపల్లిలో యథేచ్ఛగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన




2 లో...



# అస్తవ్యస్థంగా అంగన్వాడీ కేంద్రాలు

- పర్యవేక్షణ లోపం... చిన్నారులకు శాపం..
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు...
- పాపం పసిపిల్లలు.. పట్టించుకోండి..
- చుంచుపల్లి సెక్టార్ ను పట్టించుకునే వారేరి..?

**చుంచుపల్లి, ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి :**

చిన్నారుల ఆలన పాలన చూస్తూ అమ్మ ఒడి లాంటిదే అంగన్వాడీ బడి అని నిరూపించాలని ధృడ సంకల్పంతో ప్రభుత్వం లక్షలాది రూపాయలను ఖర్చు పెడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తున్నారే తప్పా అనుకున్నంతగా ఆచరణలో మాత్రం కనపడడం లేదు. ఇష్టాను రాజ్యంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తూ సమయపాలన పాటించని అంగన్వాడీ కేంద్రాలు చుంచుపల్లి మండల కేంద్రంలో కొట్టొచ్చినట్టు కనపడుతున్నాయి. నిధులు పుష్కలంగా ఉంటూ చిన్నారులకు అందించాల్సిన మెనూ ప్రభుత్వపరంగా సమకూర్చుతూ లక్షలాదిరూపాయలు ఖర్చుపెడుతున్నప్పటికీ ప్రభుత్వ లక్ష్యం మాత్రం నెరవేర్చడంలో వెనుకపడి ఉందని చెప్పవచ్చు కొన్ని సందర్భాలలో అంగన్వాడీ కేంద్రాలలో సమస్యలు

మిగతా 2 లో...

## పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు మొత్తం 74 మందికి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోలు, ఏపీవోలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నెల 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నంబర్లు అందించి వారితో ఓటింగ్ జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలోనే ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర చారి, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్,డి ఎల్ ఎం టి పూస పాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈ సంఘానికి ఎన్నికల కోడ్ వర్తించదా ..?

*టేకులపల్లి, ఫిబ్రవరి 11,ప్రజాజ్యోతి :*

తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సుమారు రెండు వారాల క్రితమే ఎన్నికల కోడ్ రావడం జరిగింది. ఎన్నికల కోడ్ ని పక్కాగా అమలు చేయాలనీ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చారు. కోడ్ ఉల్లంఘన జరగొద్దని పదే పదే జిల్లా కలెక్టర్ సమావేశాల్లో చెబుతూ వచ్చారు.ఎన్నికల కోడ్ లో భాగంగా టేకులపల్లి మండలంలో ఉన్న అన్ని రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు కప్పటం జరిగినది. వివిధ ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు,వాల్ రైటింగ్ లను తొలగించారు. కానీ జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం బే ఖాతరు చేస్తూ సాక్షాత్తు మండల విద్యాశాఖ కార్యాలయం గోడలపై ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని మాత్రం అధికారులు తొలగించలేదు. దీనిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమయం లో ఎన్నికల కోడ్ అమలు లో ఉన్న నేపథ్యం లో విద్యాశాఖ కార్యాలయం గోడ పై ఉన్న ఉపాధ్యాయ సంఘానికి ఎన్నికల కోడ్ వర్తించదా ..? ఎందుకు అధికారులు పట్టించుకోలేదు.ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నప్పటికీ ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని తొలగించకపోవడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులూ అభ్యంతరం తెలియజేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు

(మొదటి పేజీ తరువాయి...)

జరుగుతుందని తెలిపారు. వీరికి ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు సరఫరా, నిర్వహణ కొరకు నిధులు సమకూర్చడం జరుగుతుందని ఆమె తెలిపారు. వెదురు మొక్కలు నాటిన తర్వాత నాలుగు సంవత్సరాలకు దిగుబడి ప్రారంభమవుతుందని, అప్పటి నుండి 80 సంవత్సరముల వరకు ప్రతి సంవత్సరం వెదురు దిగుబడి అమ్మడం ద్వారా రైతు ఆదాయం గడించవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి సర్టిఫికెట్ ,మార్కెటింగ్ కు సంబంధించి సెర్ప్ , ఇండస్ట్రీ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ నీలేష్, మూడు మండలాల డీపీఎంలు, ఏ పీ ఎం లు, సీసీలు, ఏపీవోలు, ఎఫ్ పిఓలు, బిఓడిలు, ఉద్యానవన శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ అధికారులు రమ్య, శ్రీకాంత్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన అవసరం

**ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి నిర్ధారణ పరీక్షలు చేయించుకోండి**

**సురక్షితమైన మందులు అందుబాటులో ఉన్నాయి...**

**డా.రాందాస్ నాయక్.. వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి**





*అశ్వారావు పేట, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:*

క్షయ వ్యాధిని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాందాస్ అన్నారు. మంగళవారం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పేటమల పల్లి ,కోనేటి బజార్, అమ్మ సేవాసదనములోని పలువురికి నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులకు క్షయవ్యాధి నిర్ధారణ కొరకు తెమడ శాంపిల్స్ ను సేకరించారు. అనంతరం ముస్లిం మైనారిటీ కళాశాలలో విద్యార్థులకు క్షయ వ్యాధి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డాక్టర్ రాందాస్ మాట్లాడుతూ రక్త ప్రసరణ జరగని గోరు, వెంట్రుకలు తప్పించి క్షయ వ్యాధి అన్ని భాగాలకు సోకుతుందని ఎక్కువగా ఊపిరితిత్తులకు సోకి రోగిని ఇబ్బంది పెడుతుందన్నారు. క్షయవ్యాధి నిర్ధారణ అయిన వ్యక్తి తగ్గడం, తుమ్మడం మాట్లాడడం, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం వలన ,గాలిలో కలిసిన తుంపర్ల ద్వారా ఆరోగ్యవంతులకు సోకుతుందన్నారు. ఒక క్షయ వ్యాధి గ్రస్తుడు 15 మంది ఆరోగ్యవంతులకు ఈ వ్యాధిని అంటించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని దీనిని అంతం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. క్షయ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన నిర్ధారణ పరీక్షలు చేసి అత్యంత సురక్షితమైన మందులు ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ ప్రసాద్ ,గోపాల్, ఏఎన్ఎంలు సుజాత, అరుణ ఎంఎల్ హెచ్ పి రేష్మ ,ఎల్ టి రూజ్వాన్ ,ఎస్ టి ఎల్ ఎస్ వెంకట్ ,ఆశాలు పావని, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల టెండర్లలో గోల్ మాల్!

(మొదటి పేజీ తరువాయి...)

కొందరు బినామీ వ్యక్తులు పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారని సమాచారం. దీంతో వాహనాల టెండర్లలో భారీగా గోల్మాల్ జరుగుతుందనే అనుమానాలు ఉన్నాయి. కొంత మంది వ్యక్తులు ఊరికి ఒకరిని నియమించుకొని అర్హత గల వారిని ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయానికి తీసుకొచ్చి అన్ని వారు చూసుకుంటూ టెండర్లు వేయిస్తున్నట్లు సమాచారం. ఏ గంగా బినామీలు సదరుడరులు వేసే కార్యాలయం వద్దనే కూర్చొని టెండర్లను ఫీల్ చేసి టెండర్ దారులకు ( అర్హత గల వారితో ) ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా మూడు వాహనాలకు సుమారుగా 400కు పైగా టెండర్లు దాఖలైనట్లు సమాచారం. ఇక లక్కీ డ్రా లో బినామీలకు చెందిన వ్యక్తికి టెండర్ వస్తే కొంత సర్దుబాటు చూసుకునే అవకాశం లేకపోలేదు. ఒక్కొక్క బినామీ సుమారుగా వందకు పైగా టెండర్లు వేయిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ వారు అన్ని దాన్నే చూసుకున్న వారికి టెండర్ రానిపక్షంలో వేరే వారికి వచ్చినా గాని వారిని సైతం సెట్ చేసుకొని టెండర్ వాహనాలను తగ్గించుకోవాలని చూస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఇలా తమ ఇష్టానుసారంగా వేరుస్తున్న బినామీలకు అధికారులు కళ్లెం వేస్తారా లేక అదే విధంగా వారు వ్యవహార శైలి కొనసాగుతూనే ఉంటుందా అనేది వేచి చూడాలి.

**సింగరేణి సంస్థ వాహనాల్లో అందరూ బినామీలే**

సింగరేణి సంస్థలో కొనసాగుతున్న అద్దె వాహనాలలో అన్ని బినామీలా చేతిలోనే ఉన్నట్లు సమాచారం. టెండర్ తగ్గించుకున్న వ్యక్తికి గుడ్లు ఇచ్చి వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నట్లు విమర్శలు ఉన్నాయి. అధికారికంగా టెండర్ తగ్గించుకున్న వ్యక్తికి సంబంధించిన టెండర్ వచ్చినట్లు సంస్థ ఇచ్చే లెటర్, బ్యాంకు బుక్, ఏటియం కార్డు, చెక్కులతోపాటు అగ్రిమెంట్ భద్రం రాయించుకొని వారి వద్ద ఉంచుకుంటున్నట్లు పక్కా సమాచారం. ఇక వాహనానికి సంబంధించిన నెలవారి బిల్లులకు సైతం బినామీలే వెళ్లి అధికారులతో మాట్లాడి చేయించుకుంటున్నట్లు తెలుస్తుంది. పైగా టెండర్ తగ్గించుకున్న వారి ఆర్థిక పరిస్థితుల బినామీలకు వరంగా మారిందనే చెప్పొచ్చు. సింగరేణి ఇల్లందు ఏరియాలో కొందరు వ్యక్తులకు సుమారుగా నాలుగు నుండి ఆరు వాహనాలు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా ప్రతి వాహనంలో బినామీల హవా కొనసాగుతూనే ఉందనేది మాత్రం వాస్తవం. ఇప్పటికైనా యాజమాన్యం, స్థానిక అధికారులు చొరవ చూపి భూ నిర్వాసితులు, ప్రభావిత ప్రాంత నివాసులు, మాజీ కార్మికుల నిరుద్యోగ పిల్లలు, ప్రభావిత ప్రాంత నిరుద్యోగులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే సింగరేణి సంస్థ ప్రయత్నం విఫలం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

**పారదర్శకంగా టెండర్ల ప్రక్రియ : జీవి. మోహన్ రావు, డిజియం (పర్సనల్ )**

ఇల్లందు ఏరియాలో 3 వాహనాలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుంది. సంస్థ నిబంధనల మేరకు అర్హులైన వారే టెండర్లు వేస్తున్నారు. బినామీ వ్యక్తుల ప్రమేయం ఉన్నట్టు మా దృష్టికి రాలేదు.

## వీధిలైట్లు లేక ఇబ్బందులు

**సిబ్బంది రాత్రి సమయాల్లో వెళ్లాలంటే భయం భయం ...**





*జూలూరుపాడు, పిబ్రవరి 11 ప్రజాజ్యోతి :*

మండలకేంద్రానికి దూరంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయానికి మొదటిలో దారి కూడా సక్రమంగా ఉండేది కాదు చెట్లు దట్టంగా పెరిగి రాత్రి సమయాల్లో ఒంటరిగా వెళ్లాలంటే ఆదారిలో కష్టంగా ఉండేది. విషపు పురుగులు ఉంటాయని భయంతో ఒకరిద్దరు సహాయంతో వెళ్లేవారు. అధికారులు స్పందించి మట్టి రోడ్డును సిసి రోడ్ గా మార్చారు. దారి సమస్య తొలగింది అనుకున్నప్పటికీ రాత్రి సమయాలలో ఆ దారి గుండా వెళ్లాలంటే చీకట్లో ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. రోడ్డు పక్క విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. కానీ సిబ్బంది రాత్రి సమయాలలో వెళ్లాలంటే లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది . నడుచుకుంటూ వెళ్లే దారిలో దారికి ఇరువైపులా పొదలు ఉండటంతో భయంగా ఉన్నట్లు సిబ్బంది చెబుతున్నారు విద్యుత్ స్తంభాలు ఉన్నప్పటికీ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేస్తే రాత్రి సమయాల్లో కూడా ఇబ్బందులు ఉండవని చెబుతున్నారు. అయితే వందల సంఖ్యలో ఆడపిల్లలు హాస్టల్లో ఉంటున్నారు. రాత్రి సమయాల్లో ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమైతే చీకట్లో రావాలంటే ఇబ్బందులు పడాల్సిందే. ఇప్పటికైనా అధికారులు విద్యుత్ స్తంభాలకు లైట్లను ఏర్పాటు చేసి అటు బాలికల తల్లిదండ్రులకు కానీ విద్యాలయాల్లో పనిచేసే సిబ్బంది కానీ ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## అస్తవ్యస్థంగా అంగన్వాడీ కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి...)

పుట్టుకొస్తున్నప్పటికీ వాటిని అధికమించేందుకు ప్రభుత్వం శక్తి మేరకు ప్రయత్నం ముమ్మరంగానే చేస్తుంది. చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి సెక్టార్లో ఉన్న అంగన్ వాడీ కేంద్రాలను పరిశీలిస్తే సగానికి సగం పైగా అస్తవ్యస్థంగా మారాయి. పిల్లలు ఉంటే .. ఉపాధ్యాయులు ఉండరు.. ఉపాధ్యాయులు ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు మచ్చుకైనా కనపడరు. దీనిని బట్టి చూస్తే అంగన్వాడీ విద్య చిన్నారులకు అందని ద్రాక్షగా మారింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాల్సిన ఈ అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 10:30 గంటలు దాటినప్పటికీ మూసివేసి ఉండడం గమనార్హం. పిల్లల సంఖ్య మాత్రం ఘనంగానే చెపుతుంటారు. హాజరు అవడంలో మాత్రం సగం మాత్రమే వస్తున్నారు. ఇదేమిటనిన ప్రశ్నిస్తే ఎంత చెప్పిన పిల్లలు రావడం లేదని ప్రతిరోజు తాను అంగన్వాడీ బడులను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని దాటవేసే సమాధానం చెపుతున్నారు. అస్థవ్యస్థమైన అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఒక గాడిలో పెట్టేందుకు పర్యవేక్షించాల్సిన అధికారులే పట్టించుకోక పోవడంతో అంగన్వాడీ కేంద్రాలు ఆదరణకు నోచుకోకుండా అబాసు పాలు అవుతున్నాయి. అయితే జిల్లా కలెక్టర్ చిన్నారుల ఆరోగ్యం కోసం పౌష్టిక ఆహారం అందించేందుకు జిల్లాలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ కోసం ఇప్పటికే లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. కలెక్టర్ దృష్టి సారిస్తున్నారని తెలిసినప్పటికీ అంగన్వాడీ సిబ్బంది నిర్లక్ష్యాన్ని వీడక పోవడం గమనార్హం .

**ఈ విషయంపై జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఏమంటున్నారంటే..**

చుంచుపల్లి సెక్టార్లో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు అస్థవ్యస్థంగా మారాయని వీటి దుస్థితి దృష్టి సారించాలని సంబంధిత జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ స్వర్ణలత లెనీనాను ప్రజాజ్యోతి వివరణ కోరితే అస్థవ్యస్థమైన పాఠశాలలను పరిశీలిస్తామని, సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగన్వాడీ బడులను నిర్వహించాలని లేని పక్షంలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై వేటు తప్పదని తెలిపారు.

# మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే హాస్టల్ లో వైద్య శిబిరం

### వ్యక్తిగత పరిశుభ్రత విద్యార్థులు పాటించాలి



**టేకులపల్లి, ఫిబ్రవరి 11,ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో వైద్య బృందంచే వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు చికిత్స అందించారు. అనంతరం పిల్లలకు క్షయ కుష్టు, చర్మవ్యాధులపై అవగాహన కల్పించారు. ఎవరైనా వ్యాధులకు దూరంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చాలా అవసరమని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యకరమని అలాగే పిల్లలు ఆహారం తీసుకునే ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత విధిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా శుభ్రంగా నోటిని బ్రష్ చేసుకోవాలని అలాగే రెండు పూటలా స్నానం చేయాలని వదులుగా ఉన్న బట్టలు ధరించాలని తడి బట్టలు వేసుకోకూడదని ఆయన తెలిపారు. పరిశుభ్రత లోపించడం వల్ల చర్మ సంబంధితమైన అంటు వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి చాలా త్వరగా వ్యాప్తి చెందుతాయని తెలిపారు. తద్వారా నిద్రలేమితో చదువుల్లో ఆటల్లో వెనుకబడే అవకాశం ఉంటుంది కాబట్టి చక్కటి పరిశుభ్రమైన అలవాట్లు కలిగి ఉండాలని విద్యార్థులకు వారు సూచించారు. చర్మం సంబంధితమైన వ్యాధులు ఉన్న పిల్లల బట్టలు డెటాల్ లో ఉతికి బాగా ఎండకు ఎండిన తర్వాతనే ఉపయోగించాలని ఒకరు వాడిన బెడ్ షీట్స్, టవల్స్, బట్టలు ఎట్టి పరిస్థితుల్లో మరొకరు వాడరాదని పిల్లలకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్, స్టాఫ్ నర్స్ రేష్మ ,వైద్య సిబ్బంది సులోచన, చంద్రకళ, మజహారి, ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కినేనిని పరామర్శించిన తాతా మధు, దిండిగల



**ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి :**

ఖమ్మం జిల్లా జైలు లో ఉన్న టేకులపల్లి బిఆర్ఎస్ నాయకుడు, బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు, డిసిసిబి డైరెక్టర్ లక్కినేని సురేందర్ ను మంగళవారం ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగల రాజేందర్ లు పరామర్శించారు. అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లం వేణు, అప్పారావు, మూడు జయరాం, పూల్ సింగ్ పాల్గొన్నారు.

# అక్షరాస్యతపై గ్రామ స్థాయి శిక్షణ



**ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి :**

నాబార్డ్ సౌజన్యంతో సంఘాల సభ్యులు, ఎస్హెచ్ లీడర్లు, పుస్తక నిర్వాహకులకు అక్షరాస్యత పైన గ్రామస్థాయి శిక్షణ అక్షరాస్యతపై గ్రామ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ముకుందాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైనాన్షియల్ లిట్రసి కౌన్సిలర్స్ నాగేశ్వరరావు, జగన్ లు మాట్లాడుతూ మెరుగైన ఆర్థిక స్థిరత్వం, సామాజిక భద్రతా పథకాల ద్వారా భవిష్యత్తు కోసం ప్రణాళిక వేసుకొని మెరుగైన జీవన నాణ్యతను పెంపొందించుటకు దోహద పడతాయని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు, ఎస్హెచ్, పంచ సూత్రాలు, ఖాతాల డిజిటలైజేషన్, కుటుంబ జీవనోపాదులు ప్రణాళిక, రుణాలు పొందటం సామాజిక భద్రతా పథకాలు, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ భీమా యోజన సేర్పు ద్వారా సంఘ సభ్యులకు లోన్, ఇన్సూరెన్స్, ప్రమాద భీమా ఇన్సూరెన్స్ వడ్డీ లేని రుణాలు, మహిళా శక్తి కార్యక్రమాలు, రూపే కార్డుపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వివిధ యాప్స్ ద్వారా సైబర్ క్రైమ్స్ పై అవగాహన, ప్రత్యేక కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియం దుర్గారావు, సిసి భూలక్ష్మి, మండల సమాఖ్య కార్యదర్శి సౌజన్య, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ముడిగ కృష్ణకుమారి, నాగమణి, గ్రామ సంఘం అధ్యక్షురాలు మానస, కార్యదర్శి సైదమ్మ, కోశాధికారి ధనలక్ష్మి, వివోఏలు అరుణ, సురేష్, విజయలక్ష్మి, శ్రీలత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యాలను ఉపయోగించాలి

**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి :**

ఉపాధ్యాయులు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపయోగించాలి అని భద్రాచలం మండల విద్యాధికారి టి రమ అన్నారు.స్థానిక కేజీబీవీ పాఠశాలలో భద్రాచలం, బూర్గంపాడు మండలాలకు చెందిన గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయులు నేర్చుకుని వాటి సహాయంతో విద్యార్థులకు ఆసక్తికరంగా విద్యాబోధన చేస్తూ మంచి విద్యా ఫలాలను సాధించాలని ఆమె కోరారు. తక్కువ సామర్థ్యాలతో విద్యలో వెనుకబడిన పిల్లలకు సహాయపడటంలో ఈ డిజిటల్ విద్యాబోధనను ప్రత్యేకంగా ఉపయోగించాలని ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా సాంకేతిక మెలకువలు నేర్చుకుని బోధనా సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లీలా పాల్గొని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ నాగరాజు, మండల స్థాయి సోషల్ రిసోర్స్ పర్సన్స్ ఎం సత్యనారాయణ, సుధాకర్ రావు, గణితం రిసోర్స్ పర్సన్స్ గా బి భాస్కరరావు , భౌతికశాస్త్ర రీసెర్చ్ పర్సన్స్ గా డి ఏ రామకృష్ణ , కే రవీంద్రమ్మ , జీవశాస్త్ర రిసోర్స్ పర్సన్స్ గా కె బాలేందర్ , జివి రాంప్రసాద్ లు పాల్గొని ఈ శిక్షణను అందించారు.



# మత్తు పదార్థాల పట్ల అవగాహన తప్పనిసరి



**ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:**

మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడం పట్ల విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఇల్లందు కోర్టు ఏరియాలో గల ఎస్టీ గిరిజన వసతి గృహంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, వాటి వలన కలిగే దుష్ఫలితాలు, అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాకు విద్యార్థులు తెలిసిన వ్యక్తుల ద్వారా గాని, తెలియని వ్యక్తుల ద్వారా గాని వా రికి తెలియకుండానే బాధ్యులు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థినులకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులు, పదార్థాలలో ఏమి ఉన్నాయో తెలుసుకొని ఇవ్వడం వల్ల మత్తు పదార్థాల బారిన పడకుండా ఉంటారని, బారిన పడకుండా చూసుకునే బాధ్యత మీదేనన్నారు. అనంతరం వసతి గృహ వంటశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, న్యాయవాది మోదుగు వీరేంద్రబాబు, వార్డెన్ భరత్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# నేస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

**బూర్గంపాడు,ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :**

మండలంలోని ముసలి మడుగు గ్రామానికి చెందిన పిల్లి నాగరాజు-నాగ శ్రీ దంపతుల కుమారుడు పిల్లి సాయి కృష్ణ పుట్టుకతోనే గుండె సమస్యతో బాధపడుతున్నాడు. పిల్లి నాగరాజు ఆటో డ్రైవర్ గా,తల్లి నాగ శ్రీ పెట్రోల్ బంక్ లో పని చేస్తున్నారు. వీరికి ఇద్దరూ కుమార్తెలు ప్రవళిక ,గౌతమి, ఒక బాబు సాయి కృష్ణ ఉన్నారు. సాయి కృష్ణకు ప్రయివేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించే స్థోమత లేకపోవడంతో హైదరాబాద్ నిమ్స్ కి వెళ్లి ఆరోగ్యశ్రీ పథకం క్రింద రెండు నెలల క్రితం ఆపరేషన్ చేయించారు.ఆరోగ్యశ్రీ పథకం క్రింద చేయించినప్పటికీ వైద్య ఖర్చులకు రూ.2లక్షల వరకు అప్పు చేశారు. ప్రస్తుతం కనీసం మందులు కొనడానికి కూడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతూ ఉండడంతో మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం ట్రస్ట్ ని సంప్రదించారు. వెంటనే నేస్తం ట్రస్ట్ స్పందించి మంగళవారం రూ.10,000/- ఆర్థికసాయంగా అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి మాట్లాడుతూ మనం చేసే ఈ చిన్న సహాయం వలన పేదవారికి కొంత ఆర్థిక వెసులుబాటు కల్పించడమే కాకుండా, నేస్తం ట్రస్ట్ ను ఆదర్శంగా తీసుకొని పేద వారికి సహాయం చేయాలనే ఆలోచన కలిగిన మనసున్న వారు ఎంతో మంది స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. సాయి కృష్ణకు ఇంత చిన్న వయస్సులోనే బైపాస్ సర్జరీ చేయడం కలిచి వేసిందని అందుకే వెంటనే నేస్తం ట్రస్ట్ నుండి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, గౌరవ అధ్యక్షులు సంకా సురేష్, జాయింట్ సెక్రటరీ ఆవుల శివ నాగిరెడ్డి, సభ్యులు కైపు రమేష్ రెడ్డి , డి బాల నారాయణరెడ్డి, పేరం రామిరెడ్డి పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలుపాలి

### -ఎంపీడీవో జమలారెడ్డి

**బూర్గంపహాడ్,ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :**



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాల లిస్ట్పై అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సారపాక రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. సారపాకలోని మొత్తం 19045 ఓటర్లు ఉన్నారని, మొత్తం 18వార్డులకు గాను మూడు పోలింగ్ సెంటర్లు ఏర్పాటుకు ముసాయిదా రూపొందించామన్నారు. లిస్ట్ పరిశీలించి అభ్యంతరాలుంటే తెలపాలన్నారు. రాజకీయ నాయకులు మాట్లాడుతూ గాంధీనగర్ లో కూడా ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గాంధీనగర్ లో ఒక కేంద్రాన్ని పరిశీలించి చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో విద్యారంగం అభివృద్ధి

### ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ జుంకీలాల్



*జూలూరుపాడు,ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి :*

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థుల ఎలా బోధించాలని విషయాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక కస్తూర్బా బాలికల కాలేజీలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమం పూర్తి అయిన అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులకు బోధించడం ద్వారా విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానళ్లలో లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం సాఫ్ట్వేర్ వినియోగంపై మండలంలోని తెలుగు, హిందీ, ఇంగ్లీష్,గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులకు అన్ని పాఠశాలల్లో IFP ప్యానళ్లను ఏర్పాటు చేశామని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. మండలం ఉపాధ్యాయులందరు ఈ శిక్షణ సద్వినియోగం చేసుకుని సాంకేతిక ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా, జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు సంపత్ కుమార్ కృష్ణ, చంద్రశేఖర్, పటేల్ రమణమ్మ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలో సత్తా చాటిన సెయింట్ జోసఫ్ హైస్కూల్



*చుంచుపల్లి, ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి :*

జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్వర్ణం రజితం సాధించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు ...చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 7వ తరగతి చదువుతున్న అబ్దుల్ అయాన్ ఈనెల 9న సరూర్నగర్ ఇండోర్ స్టేడియం , ఎల్ బి నగర్, హైదరాబాదులో నిర్వహించిన 4వ ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో మాస్టర్ అబ్దుల్ అయాన్ కత పోటీలో రజత పథకం సాధించాడు. 3వ తరగతి చదువుతున్న సి. హెచ్ జైదీప్ ఈనెల 9న యం.ఏ.ఆర్ గార్డెన్స్ , నర్సంపేట, వరంగల్ జిల్లా నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో మాస్టర్ సిహెచ్.జయదీప్ కత పోటీలో లో( 8 సంవత్సరంల వయస్సు గ్రూప్ ) స్వర్ణం సాధించాడు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వీరిద్దరిని అభినందించారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి

*పాల్వంచ, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి ):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఖాసిం మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు మరియు శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షుడు భాషా ఆధ్వర్యంలో ఘనంగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులర్పించారు. ముందుగా ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ ఘంటసాల వెంకటేశ్వరరావు లేకపోయినా ఆయన పాడిన వెన్నోవేల పాటలు మన ముందు ఇంకా సజీవంగానే మిగిలి ఉన్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసిం భాషా మోలా రహీం జాని రసూల్ మీరా మస్తాన్ సిద్దు పాల్గొన్నారు.



# ఇసుక మాఫియాపై రెవెన్యూ అధికారులు దాడులు

*బూర్గంపహాడ్,ఫిబ్రవరి11 ప్రజా జ్యోతి :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టి నగర్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణాపై రెవెన్యూ అధికారులు, పోలీసులు దాడులు చేశారు. డిప్యూటీ తహశీల్దార్ రామ్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమ ఇసుక విషయంలో సోమవారం రాత్రి విధులు నిర్వహిస్తున్నడంతో పినపాక పట్టి నగర్ గ్రామంలో కిన్నెరసాని నది నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు ఇసుక మాఫియా పై రెవెన్యూ సిబ్బంది, పోలీసులు దాడులు నిర్వహించారు.ఇందులో భాగంగా కిన్నెరసాని నది నుంచి ఇసుక తరలించడానికి సిద్ధంగా ఉన్న 10 ట్రాక్టర్ లను పట్టుకున్నారు. అందులో 9 ట్రాక్టర్ల డ్రైవర్లు పరారు కాగా ఒక డ్రైవర్ ను అదుపులోకి తీసుకోని, ట్రాక్టర్ ను తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. వదిలి వెళ్లిన ట్రాక్టర్ల నెంబర్లను గుర్తించామని వారిపై కేసులు నమోదు చేయడానికి తహశీల్దార్ కు వివరాల అందించామని తెలియజేశారు. వారితో పాటు పోలీస్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### అక్రమ ఇసుక సీజ్

మండలంలోని పినపాక పట్టి నగర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 24 ట్రిప్పుల ఇసుకను మంగళవారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు సిబ్బందితో కలిసి సీజ్ చేశారు.

# ఘనంగా దయాకరరెడ్డి జన్మదిన వేడుకలు

*పాల్వంచ, ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి ):*



పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల నాయకత్వంలో ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకరరెడ్డి జన్మదిన వేడుకలుకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుంబూరు దయాకరరెడ్డి గ జన్మదినం సందర్భంగా రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.సోమవారం రాత్రి పాల్వంచ అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో దయాకరరెడ్డి బర్త్ డే కేక్ ను కొత్వాల కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టి కాంగ్రెస్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తలకు ఖమ్మం పట్టణంలో పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నిత్యం అందుబాటులో వుంటూ, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి అడుగుజాడల్లో నడుస్తున్నారన్నారు. దయాకరరెడ్డి మున్ముందు ఎన్నో పదవులు పొందాలని కొత్వాల ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము, చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసుమాల్ల సుందర్ రావు, మస్నా శ్రీనివాస్, సాంబయ్య, ఎలికా నాగేశ్వరరావు, పరిమి శివ, సామా వెంకట్ రెడ్డి, ఆడెపు దయాకర్,భద్రాద్రి కోతగుడెం జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్ష కార్యదర్శులు కిన్నెర లక్ష్మణ్, ఉలవలపూడి జానకీరాము (డప్పు రాము), జిల్లా మహిళా అధ్యక్షురాలు వల్లూరపు లక్ష్మీప్రసన్న, కళాకారులు పాకలపాటి రోశయ్య చౌదరి, బాషా (జూనియర్ గద్దర్), దాసరి వీర మోహన్, కిన్నెర మని,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడి పై దాడి హేయమైన చర్య

### నిందితులను కఠినంగా శిక్షించాలి

### సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్

*ములకలపల్లి, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:*

మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడి పై జరిగిన దాడి అత్యంత హేయమని, రామరాజ్యం ముసుగులో రౌడీ మూకల దాడి తీవ్ర ఖండనీయమని సీనియర్ జర్నలిస్టు యండి. ఉస్మాన్ ఖాన్ అన్నారు. తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న రంగరాజన్ లౌకికవాది, ప్రజాస్వామ్యవాది, పరమత సహనం కలిగిన వ్యక్తి అని అన్నారు.



అలాంటి వ్యక్తిపై మతోన్మాద మూకలు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పూజారులపై, మరెవరిపైనైనా ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మతం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొందరు మతోన్మాదులు ఎంత విద్వేషం వెళ్ళగక్కుతున్నా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం వల్లనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆరోపించారు. చిలుకూరు బాలాజీ ప్రధాన పూజారిపై జరిగిన దాడి అలాంటి ధైర్యమేనన్నారు.

# అర్హతకు మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవు

### ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాల్సిందే... జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్

*అశ్వారావుపేట, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:*



కొందరు అర్హతకు వైద్యం చేస్తున్నారని, ప్రజలకు వైద్యం అందించే విషయంలో నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. మంగళవారం దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించిన అనంతరం మండలంలో ఉన్న పలు ప్రైవేట్ హాస్పిటల్స్, రక్త పరీక్ష కేంద్రం తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా మందలపల్లి క్రాస్ రోడ్లో శ్రీ విజయసాయి మెడికల్ షాప్ నందు నిబంధనలు పాటించకుండా ఆర్ఎంపి ప్రాక్టీస్ చేస్తూ హైయర్ యాంటీబయటిక్, థైరాయిడ్స్ ఇస్తున్నట్లుగా గుర్తించిన ఆయన వెంటనే సీజ్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం విషయంలో ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయవద్దని, కొన్ని సందర్భాల్లో విపత్కర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మీ దగ్గరకు వచ్చే వారిని భయాందోళనకు గురిచేసి రక్తపరీక్షల పేరుతో ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్త్ , ఇమ్యూనిజాషన్ అధికారి డా .బాలాజీ, డా. మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

